18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 14 అక్టోబర్ 2024 పేజీలు : 8

# జన్మదిన వేడుకలకు దూరం



## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్

శంషాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13) : ప్రతి ఏడాదిఅక్టోబర్ 14న అభిమానులు, పార్టీ కార్యకర్తల ఘనంగా జరుపుకునే నా జన్మదిన వేడుకలను ఈ ఏడాది (నేడు) జరుపుకోవడం లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్కా వేణుగోపాల్ తెలిపారు. సమీప కాలంలో తనకు అత్యంత ప్రీతిపాత్రురాలైన సోదరితో పాటు మేనల్లుడు వెంకటరమణ (టిల్లు) అకాల మరణం చెందడం, ఇంకా ఆ విషాదం నుంచి బయటపడలేని సందర్భంలో జన్మదిన వేడుకలు నిర్వహించుకోకూడదనే నిర్ణయానికి వచ్చినట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో అనునిత్యం నా అభివృద్ధిని ఆకాంక్షిస్తూ... జన్మదినం సందర్భంగా ఆశీర్వాదాలు ఇచ్చేందుకు వచ్చే అభిమానులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద మనస్సుతో అర్థ చేసుకుంటారని కోరుకుంటున్నానని తెలిపారు. ప్రజా సేవలో నన్ను వెన్నంటి మందుకునడిపే వారందరి ఆశీస్సులు ఎల్లప్పుడు నాపై ఉండాలని వేణుగోపాల్ ఆకాంక్షించారు.

## తాండూరు అభివృద్ధి కోసం

# అదనపు నిధులు తెస్తా...

- మిగితా ప్రాంతాలకన్నా తాండూరు చాలా వెనుకబడి ఉంది
- గత పాలకుల స్వార్థం, నిర్లక్ష్యంతోనే అభివృద్ధి జరగలేదు
- అన్నిట్లో కమిషన్‌లు దండుకోవడంతోనే అభివృద్ధికి బ్రేక్ పడింది
- మరో ఏడాదిలోపు ఈ ప్రాంతం రూపురేఖల్ని మారుస్తా
- విలేకరులతో జరిగిన చిట్ చాట్‌లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): తాండూరు ప్రాంతం అభివృద్ధి కోసం అదనపు నిధులు తెచ్చి అన్ని రంగాలలో అభివృద్ధిని వేగవంతం చేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఈ ప్రాంతంకు అదనపు నిధులు వస్తున్నాయని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నాడు నిర్వహించిన మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్యే పలు విష యాలు వెల్లడించారు. తాం డూరు ప్రాంతం అభివృద్ధి తమ లక్ష్యం అని అందుకు అను గుణంగా ఒక ప్రణాళిక ప్రకారం ముం దుకు సాగు తున్నట్లు ఆయన వెల్లడించారు. మిగితా ప్రాం తాలకన్న తాండూరు ప్రాంతం అభి వృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, ము ఖ్యంగా రోడ్ల పరిస్థితి అధ్వా నంగా ఉన్న దని, గత పాలకులు కమిషన్‌లు దండుకో వడం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం

మిగతా 3లో

## దసరా వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): వికారాబాద్ శనివారం నిర్వహించిన దసరా వేడుకలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ పట్టణం, ఆలంపల్లిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం బోనమ్మ ఆలయం వద్ద రావణ దహనంలో పాల్గొని ఆయన చేతుల మీదుగా రావణుడిని కాల్చేశారు. శమి పూజ నిర్వహించి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం రోజు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్(ప్రజా భవన్) లో స్పీకర్ ప్రసాద్ కుమార్ కు నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజలు వచ్చి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో సంచలనం కలిగించిన

# బదిలీల వేటు ఉత్తుత్తిదేనా..?

- మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ ఇచ్చిన ఆదేశాలు అమలులోకి రావా..?
- ఉన్నతాధికారి ఆదేశాలకు అడ్డుపడుతున్న బడా నేతలు
- పోలీసు శాఖపై వ్యక్తం అవుతున్న తీవ్ర విమర్శలు
- యాలాలలో ఆగని అక్రమ ఇసుక

3లో






మొయినాబాద్ : విజయ దశమి పర్వదినం సందర్భంగా శనివారం నాడు మండల పరిధిలోని ముర్తుజగూడలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని మహిళలంతా భక్తిశ్రద్దలతో తీరొక్క పూలను సమకూర్చి... బతుకమ్మను పేర్చి... ఆటాపాటలతో పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా... అంటూ నిమజ్జనం చేసేందుకు సిద్దమైన సందర్భంలోని దృశ్యం. ఈ వేడుకల్లో గ్రామస్తులు సామ శివారెడ్డి, గుంతల దర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ క్రిష్ణయాదవ్, విక్రమ్‌రెడ్డి, బైకని గోపాల్, శేరిబాయి గణేష్, కన్నయ్యగారి జంగయ్య, జవ్వోజి యాదయ్య, గుంతల విఠల్‌రెడ్డి, మతీన్‌ఖాన్‌తో పాటు యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న ఐజి, ఎమ్మెల్యే





**అలంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఐజి జ్యోతి బుద్ధ ప్రకాష్ కుటుంబ సమేతంగా, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ అర్చకులు పూర్వకమంతో స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు జోగులాంబ దేవి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం వీరికి ఆలయ అర్చకులు ఆలయాల విశిష్టతల గురించి వివరించారు. మీరు వెంట అలంపూర్ ఎస్సై. వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ పాస్టర్స్ దినోత్సవము



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల కేంద్రంలోని ఎంబి సీయోను చర్చ్ లో ఆదివారం ప్రపంచ పాస్టర్స్ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి చిన్న చింతకుంట,అమరచింత, మక్తల్ ఫీల్డ్ పాస్టర్లు హాజరైనారు.ఈ సందర్భంగా రెవ.జి.మోషే రెవ.ఎస్.ఎస్. రాజులు రెవ. సి ఎ.జెర్మియా పాస్టర్లను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎం బి డి ఓ సెక్రెటరీ ఎస్.శేఖర్ మాట్లాడుతూ సేవకుడా నీ భాగ్య మెంత గొప్పదని సేవ చేయు నీ బ్రతుకు ధన్య మైనది దేవుని పిలుపునకు లోబడి ప్రభు పరిచర్య ప్రారంభించి నిత్యం దేవుని రాజ్య సువార్త విస్తరణకు విశేష కృషి చేస్తూ అనేకులను ప్రభువు వైపు నడిపిస్తూ నిత్య జీవ వారసులుగా తీర్చి దిద్దుతూ మన కొరకు మన కుటుంబ క్షేమం కోసం మన సంఘం కొరకు ప్రార్థిస్తూన్న మన ప్రియతమ దైవ జనులందరికి హృదయ పూర్వక ప్రపంచ పాస్టర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సంఘా ట్రాజరర్ సి.సుదర్శన్,జి.అబ్రహం,పాస్టర్లు రెవరెండ్ సువార్త రాజు, యేసు కుమార్,సుధాకర్,పరంజ్యోతి,సుమన్, నెహెమియా, బాబు,జయానంద్,జస్టిన్, ఏలీయా, సుధాకర్,దేవ సహాయం, కొండన్న, సత్యా నందం, ప్రవీణ్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## చొక్కంపేటలో ఘనంగా దసరా వేడుకలు ..
## గ్రామ ప్రజల్లో జోష్ నింపిన అభిమన్యుడు..



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలం చోక్కం పేట్ గ్రామంలో శనివారం నిర్వహించిన దసరా ఉత్సవాల్లో బీఆర్ఎస్ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి గ్రామస్తుల్లో జోష్ ని నింపారని చెప్పవచ్చు. సాయంత్రం వేళలో నిర్వహించిన శమీ పూజలో పాల్గొన్న యువనేత అభిమన్యు రెడ్డి జమ్మి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఒక్కరికి ఒక్కరు పెట్టుకుని ఆలయ్ బాలయ్ తీసుకుని దసరా పండగ జరుపుకున్నారు. ఈ దసరా ఉత్సవాల్లో అభిమన్యు రెడ్డి తో పాటు గ్రామ మాజీ సర్పంచ్ మంచాల కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, కుత్నేపల్లి సర్పంచ్ సేవ్యానాయక్, ఉప సర్పంచ్ నీలమ్మ, వార్డు మెంబెర్స్ వన్నె రాజు, మంచాల నర్సింహులు, బోయ రాజు, కో ఆప్షన్ అజీమోద్దీన్, వెంకటేష్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేస్తూ ఆదర్శంగా నిలిచిన అమరుడు
## జిఎం సాయిబాబా
## ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి. కె.గణేష్

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** డిల్లీ సెంట్రల్ యూనివర్సిటి ప్రొపెసర్ జి ఎన్. సాయిబాబా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ అక్టోంబర్ 12న హైదరాబాద్ నిమ్స్ లో చికిత్స పొందుతు తుది శ్వాస విడిచిన జి యన్ సాయిబాబా 90%అంగవైకల్యంతో చక్రాల కుర్చీలో కూర్చొని పాఠాలు బోధిస్తే విద్యార్థులు చైతన్యం అయి విద్యార్థుల హక్కులకై ప్రజా హక్కులకై ఎక్కడ పోరాడుతారో అని రాజ్యం ఏ విచారణ లేకుండానే దశబ్దం కాలం పాటు నాలుగు గోడల మధ్య పాసిస్ట్ బీజేపీ ప్రభుత్వం నిర్భంధించిందనీ సైన్యం మంది బలంతో రాజ్యం రెంకాలేస్తుంటే 90%అంగవైకల్యంతో ఉన్న చక్రాల కూర్చిలో కూర్చొని రాజ్యమును కదిలించిన దికర స్వరం అని ప్రొపెసర్ జి యన్.సాయిబాబా అన్నారు.పాసిస్టు మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అంగవైకల్యం ఉన్న ప్రో.. సాయిబాబ ను నాగపూర్ జైల్లో దశబ్ది కాలం పాటు నిర్భంధించిన మోకావోణీ ధైర్యంతో ఎంతో మంది విప్లవ పార్టీలో పని చేస్తున్న శ్రేణులందరికి ఆదర్శగా నిలబడిన అమరుడు సాయిబాబ కు సిపిఐ(యం ఎల్)మాస్ లైన్ ప్రజాపంథా పార్టీగా,భారత కార్మిక సంఘాల సంఖ్య ఐఎఫ్టియు విప్లవ జోహార్లు నివాళ్లు అర్పిస్తున్నామన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ బొల్లు గట్టు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**- కన్నుల విందుగా స్వామివారి ఊరేగింపు**





**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని అతి పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ బొల్లు గట్టు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం దసరా పండగ కు తొమ్మిది రోజుల ముందు నుంచి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి ఇక్కడ ముఖ్యంగా చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే గ్రామంలో నాటి నుండి నేటి వరకు రెండు కిలోమీటర్ల మేర స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది ఎర్రవల్లి గ్రామం నుండి పదవ బెటాలియంలోని బొల్లు గట్టు దగ్గర వరకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో శోభయాత్ర వెంట వస్తూ ఉంటారు నేటికీ ఈ ఎర్రవల్లి గ్రామస్తులు శోభయాత్ర వృషభ రాజులతో కూడిన బండ్లనే ఉపయోగిస్తారు ఇదే ప్రత్యేకత కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ బొల్లు గట్టు ఆంజనేయస్వామి శోభయాత్రను గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగిస్తారు ఊరేగింపు సమయంలో చిన్నారులు కోలంటాలు నృత్య ప్రదర్శనలు చిన్నారులు వేషధారణ భక్తితో కూడిన భజన పాటలు భక్తులను ఎంతో ఉల్లాసానికి గురిచేస్తాయి. దసరా పండుగకు ముందు రోజు అఖండ భజన పోటీలు నిర్వహిస్తారు ఈ పోటీలలో చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు కర్ణాటక పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామాల నుంచి భజన భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు భజన పోటీలు రాత్రి ఏడు గంటల నుండి ఉదయం ఏడు గంటల వరకు జరుగుతాయి. ముఖ్యంగా చెప్పుకునే విషయం శోభయాత్ర ప్రారంభం అయిన దగ్గర నుండి ముగిసే వరకు మహిళలు శోభయాత్రకు ముందు పురాబాయి నీళ్లను మహిళలు బిందెలతో పోసుకుంటూ పోవడం ప్రత్యేకత శోభయాత్ర ముగిశాక గుడి దగ్గరికి రాగానే పురాతనమైన ఆండాలో బెల్లం బువ్వ నైవేద్యంగా పెట్టి గ్రామంలోని ప్రతి ఇంటికి పంచడం విశేషం ఈ తొమ్మిది రోజులు దీపాల కాంతులతో గ్రామం మొత్తం కాంతితో వెలిగిపోతుంది నేటికీ శ్రీ బొల్లు గట్టు వీరాంజనేయ స్వామి కోరిన కోరికలు తీర్చే స్వామిగా విరాజిల్లుతున్నాడు ఈ ఉత్సవాలకి గ్రామంలోని పెద్దలు హనుమాన్ యూత్ సభ్యులు ప్రతి ఒక్కరూ కృషి చేస్తారు.

# నేడు కలెక్టరేట్ లో దిశ సమావేశం..



**- హాజరుకానున్న నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, - ప్రజావాణి రద్దు - జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అధ్యక్షతన సోమవారం వనపర్తి ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో దిశా సమావేశం ఉన్నందున అధికారులు అందరూ దిశా సమావేశానికి హాజరవుతారు. అందువల్ల సోమవారం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదివారం ప్రకటనలో తెలిపారు. వ్యయ ప్రయాసలకోర్చి ప్రజలు ఎవరు ప్రజావాణి దరఖాస్తులు తీసుకొని రావద్దని కలక్టర్ విజ్ఞప్తి చేశారు.

## బజ్జీల బండి నడుపుతున్న మహిళపై నూనె చల్లి హత్యాయత్నం



**- ఖండించిన ప్రజాసంఘాల , దళిత సంఘాల నాయకులు**

**- తక్షణమే డీఎస్పీ చర్య తీసుకోకపోతే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడికైన వెనకబోము**

**- ప్రజా సంఘం నాయకుడు ఎంఎస్పి జిల్లా నాయకుడు ఐజ.రాజు మాదిగ**

**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం చిన్న పోతులపాడు గ్రామంలో గత గురువారం రోజున ప్రశాంతమ్మ అలియాస్ ఎస్తేరమ్మ (27) భర్త రామకృష్ణ అనే మహిళ ఆమె ఇంటి దగ్గర బజ్జీల బండి పెట్టుకొని బజ్జీలు చేయుచుండగా ఆమె ఇంటి పక్కనే ఉన్న చాకలి యుగంధర్, చాకలి సత్తి, అరుణమ్మ లు బజ్జీల బండి దగ్గరకు వచ్చి అక్కడ బజ్జీలు ఎందుకు అమ్ముతున్నావని వాదోపవాదులకు దిగి గొడవ పెట్టుకుని సరసలా తాగుతున్న బజ్జీల వేడి నూనెను ఆమెపై పోసి దాడి చేశారు. వెంటనే తల్లడిల్లుతున్న ఆమెను స్థానికులు గమనించి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతుంది. ఈ సంఘటనపై మానవపాడు ఎస్సై చంద్రకాంత్ దాడి చేసిన వ్యక్తులపై ఎలాంటి చర్య తీసుకోవడం లేదని కావాలనే కేసులు బక్కదవ పట్టిస్తున్నారని బాధితురాలు బంధువులు వాపోయారు, దాడి చేసిన ముగ్గురు వ్యక్తులను కచ్చితంగా శిక్షించి బాధితురాలకు న్యాయం జరిగే వరకూ ఎంతటి చర్యకైనా వెనకబోమని ప్రజాసంఘాల నాయకులు తెగేసి చెబుతున్నారు. **దాడిని ఖండించిన ఎంఎస్పి జిల్లా కన్వీనర్ రాజు మాదిగ :** జోగులాంబ గద్వాల జిల్లాలో రోజురోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్న డిఎస్పీ కానీ పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రాణాపాస్థితిలో ఉన్న బాధితులను పరామర్శించిన అనంతరం ఎంఎస్పి ఐజ ఇన్చార్జి రాజు మాదిగ అన్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీ కేసులపై డిఎస్పి నిర్లక్ష్య ధోరణిగా ఉంటున్నారని ఇలాగే కొనసాగిస్తే త్వరలోనే ఎస్పీ కార్యాలయాన్ని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ని ఆహ్వానించి ముట్టడిస్తామని అన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి నిందులపై పైన చర్య తీసుకుంటే బాగుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పల్లెపాడు మస్తాన్ మాదిగ , జల్లాపురం శ్రీను మాదిగ, రాష్ట్ర దళిత జర్నలిస్ట్ సంఘము సలహాదారుడు రంజిత్ కుమార్, బిజ్వారం జర్నలిస్ట్ తిరుమలేష్, గోనుపాడు భాస్కర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# స్పెషల్ బస్సుల పేరిట ప్రయాణికులపై ఆర్టీసీ వడ్డన



**- దసరా పండుగ ఆసరా చేసుకుని దోపిడే ధ్యేయంగా ఆర్టిసి అంటూ స్థానిక నాయకుల ఆరోపణ..?**

**- డి ఎం ను నిలదేసిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్.**

**నారాయణపేట మేజర్ న్యూస్:** దసరా సెలవుల్లో ఆర్టీసీ యాజమాన్యం ప్రయాణికులపై 50 శాతం అధికంగా చార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులపై భారం మోపారు. ఇట్టి చార్జీలను ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించినట్లు ప్రజలకు ప్రయాణికులకు విధితమే, అయినప్పటికీ ఆర్టీసీ యాజమాన్యం ఒక హిందూ పండగలకే అధికంగా చార్జీలు వసూలు చేయడం దారుణమని, ప్రయాణికుల తరపున ఆదివారం నాడు ఆర్టీసీ బస్టాండ్ లో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షుడు మేల్గిరి కాంబ్లే, నగర ఉత్సవ కమిటీ కార్యదర్శి మురళి బట్టడ్ , పతాంజలి యోగ సమితి కన్వీనర్ రాజేష్ లాహొటి, నారాయణ తదితరులు ప్రయాణికుల తరపున డిపో మేనేజర్ ను నిలదీశారు. ఆర్టీసీలో సర్వీస్ బస్సులు ఉన్నప్పటికీ వాటిని సరైన వేళల్లో నడిపించకుండా, గంటల తరబడి బస్సులను ప్లాట్ ఫారం మీదకి పంపించకపోవడం, అలాగే వాటి స్థానాల్లో సర్వీస్ బస్సులకే స్పెషల్ బస్సులుగా స్టిక్కర్లు అతికించి అధిక చార్జీలు వసూలు చేస్తూ ప్రజలను, ప్రయాణికులను లూటీ చేస్తున్నారని ఆరోపిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. నారాయణపేట నుండి హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణికులకు ఒక్కరికి 230 రూపాయల ఛార్జ్ సర్వీస్ బస్సులో ఉండగా, అలాంటిది స్పెషల్ బస్సుల్లో 350 రూపాయలు వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఉదయము 9 గంటల పది నిమిషాల నుండి 11 వరకు వెళ్లవలసిన బస్సుల సమయ సూచిక లేకపోవడం, అదే విధంగా మధ్యాహ్నం రెండున్నర నుండి 4 గంటల వరకు వెళ్లవలసిన ఎంట్రీలు లేకపోవడాన్ని పట్టా నాయకులు గమనించి ఆందోళనకు దిగారు. అట్టి సమయ సూచిక బుక్ లో సర్వీస్ బస్సులు వెళ్లవలసిన సమయంలో స్పెషల్ బస్సులను పంపించి ఆర్టీసీ లబ్ధి పొందిందని ప్రయాణికుల నడ్డి విరిచిందని ఇట్టి విషయాన్ని ఆర్టీసీ డిఎం లావణ్య దృష్టికి తీసుకువెళ్లారు. అదే సమయంలో సర్వీస్ బస్సు వెళ్లవలసిన ప్లాట్ఫామ్ మీద స్పెషల్ బస్సు ఉండడాన్ని వారు గమనించి డిపో మేనేజర్ ని ప్రశ్నించగా అప్పటికప్పుడే ఆ బస్సును వెనక్కి మళ్లించి, సర్వీస్ బస్సును పంపించడం జరిగిందనీ అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తే గాని స్పందించని అధికారులు ఉన్నారంటూ నాయకులు ఎద్దేవా చేశారు. డిపోలో ఉన్న సర్వీస్ బస్సులను సరైన వేళలలో పంపిస్తే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందికర పరిణామాలు లేవన్న విషయాన్ని గమనించిన నాయకులు డిఎం లావణ్య దృష్టికి తీసుకువెళ్లారు. సర్వీస్ బస్సులు అయిపోగా ఇంకా ప్రయాణికులు వేచి ఉంటే అప్పుడు స్పెషల్ బస్సులను వేసి ప్రయాణికులను తరలించే బాధ్యత చేపట్టాలని, ఇట్టి కార్యక్రమంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్, మురళి బట్టడ్, రాజేష్ లాహొటి, భగత్ రామ్, మేల్ గిరి కాంబ్లే, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బస్టాండ్ ల దగ్గర ఏర్పడిన రద్దీని క్లియర్ చేయాలని ఉద్దేశంతో ఒత్తిడి ఉంటే ఏర్పాటు చేయాల్సిన స్పెషల్ బస్సుల గురించి 50% ఎక్స్ట్రా టికెట్ అమౌంట్ తో బస్సులు నడపాలని జీవోను అడ్డం పెట్టుకొని జిల్లా కేంద్రంలో బస్టాండ్ లో షెడ్యూల్ బస్సులను కండక్టర్లు లేరు డ్రైవర్లు లేరు అనే సాకుతో వాటిని మూలన పెట్టి స్పెషల్ బస్సులు అంటూ ఒక పోస్టర్ తగలేసి తిరుగు ప్రయాణం ప్రయానికి ప్రయాణానికి సిద్ధమైన ప్రయాణికుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. మధ్యాహ్నం ఒకటి గంటల నుండి బస్టాండ్ నుండి నడవాల్సిన షెడ్యూల్ బస్సులను మూలకు పడేసి వాటి స్థానంలో స్పెషల్ బస్సులను నడిపిన వైనాన్ని అడ్డుకున్న పరివార్ సంస్థల సభ్యుల విజ్ఞాపనను డీఎంఆర్ఐ మరియు ఆర్ఎం లు పక్కనపెట్టి తమ బాదుడును యధావిధిగా కొనసాగించిన విధానాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు.

తాండూరు అభివృద్ధి కోసం

# అదనపు నిధులు తెస్తా...

**మొదటిపేజీ తరువాయి...** ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతోనే పరిస్థితి ఈ రకంగా ఉన్నదని ఆయన అన్నారు. అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. తాను ముప్పై సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నానని,తాను జడ్పీటీసీ,డీసీసీబీ ఛైర్మెన్ గా కూడా పనిచేసి ప్రస్తుతం ఈ ప్రాంతం ప్రజల ఆశీర్వాదం తో ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన వెల్లడించారు. తాను వ్యాపారపరంగా,ఆర్థికంగా బాగానే ఉన్నానని, ఎవరితో డబ్బులు తీసుకోవాల్సిన అవసరం లేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అక్రమ ఇసుక,మైనింగ్ అనేది పెద్ద బోగస్ అని,గతంలోని పాలకులు అక్రమ పద్ధతులలో నడిచారని,అది ఇప్పుడు సాగకపోవడం తో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన కొట్టిపడేశారు. బైపాస్ రోడ్డు పనులు ప్రారంభమై పన్నెండు సంవత్సరాలు అవుతున్న ఎందుకు పూర్తి చేయలేదని, చిలుక వాగు,గొల్ల చెరువును ఎందుకు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం లేని ప్రొసీడింగ్స్ తెచ్చి అందరిని మోసం చేసారని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మండిపడ్డారు.బషీరాబాద్ మండలంలోని మైల్వార్,నీళ్లపల్లి ప్రాంతాలలో ఉన్న కర్ణాటక సరిహద్దు సమస్య ముప్పై ఏళ్ల నుంచి ఎవరు పట్టించుకోలేదని, తన కృషి తోనే ఇటీవలనే రెండు రాష్ట్రాల అధికారులను సమన్వయం చేసి ఒక కొల్లికి తేవడం జరిగిందని అన్నారు. తాండూరు, వికారాబాద్ ప్రధాన రోడ్డు ను ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు. పాత తాండూరులో ప్లై ఓవర్ కు బ్రిడ్జి కోసం 15 ఏళ్ల క్రితం శిలపలకలు వేశారు కానీ తట్టెడు మట్టి కూడా తీయలేదని ఆయన అన్నారు. కోట్ పల్లి, జుంటిపల్లి, శివసాగర్ ప్రాజెక్టులకు అదనపు నిధులు రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. యాలల మండలం దౌలపూర్ గ్రామ ప్రాంతంలో కృషి విఘ్నానా కేంద్రంను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. గత పాలకులు ఇక్కడ గెలుపొంది పదవులను అడ్డం పెట్టుకొని హైద్రాబాద్ లో ఎంజాయ్ చేశావరని, తాను వారంలో 3,4 రోజులు తాండూరులోనే ఉంటూ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.గతంలో ప్రతినిత్యం పాలకుల నుంచి బెదిరింపులు, పోలీస్ స్టేషన్ లాల్లో కేసులు నమోదు చేసేవారని, అన్యాయలపై ఎవరైనా తిరగబడితే వారి పరిస్థితి గోరంగా ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని,తాండూరు ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఉంటుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండేవారికే పదవులు, ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో తమరిని ఓడించడానికి తీవ్ర ప్రయత్నాలు చేసినా వారు కూడా ఇప్పుడు తన చుట్టూ తిరుగుతున్నారని, ఇది చూసిన వారు రకరకాలుగా చర్చించుకుంటున్నారని,కొందరు విలేకరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు.తమరన్నది వాస్తవమేనని, వాళ్ళని పిలువకపోయిన తన దగ్గరకి వచ్చి ఫోటోలు దిగుతున్నారని, నేను కూర్చోక ముందే పక్కాలో కలిగే ఉన్న కుర్చీలో కూర్చుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తాను అన్ని రకాలుగా ఆచితూచి ముందుకు సాగుతున్నానని,ఎవరుకుడా ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని ఈ ప్రాంతం అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుదాం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడించారు.




## ఘనంగా దసరా వేడుకలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : విజయదశమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో దసరా ఉత్సవాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన జమ్మికొమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రామాలయం ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. రావణ దహనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ గారు సంప్రదాయబద్ధంగా నిర్వహించి రావణాసురుడిని దహనం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్ ఐ జి లోని ఎల్లమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ విచ్చేసి ఉత్సవాలు జరుపుకున్నారు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..కష్టాల కడలి నుంచి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

పోలీసు శాఖలో సంచలనం కలిగించిన

# బదిలీల వేటు ఉత్తుత్తిదేనా..?




తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః అక్రమ ఇసుక రవాణా కట్టడిలో విమఫలమైన ముగ్గురు సిఐలు, 13 మంది ఎస్.ఐ లపై వేటు, బదిలీ వేటు వేసిన హైదరాబాద్ మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ జారీ చేసిన ఉత్తర్వులు అమలు కావడం లేదా? అమలు కావడం లేదని చెప్పవచ్చు.అక్రమ ఇసుక రవాణా కట్టడిలో విఫలమైన తొమ్మిది జిల్లాల్లోని ముగ్గురు సిఐ లు మరియు 13 మంది ఎస్.ఐ లపై ఐజి సత్యనారాయణ ఈ నెల 3వ తేదీన వేటు, బదిలీ వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కొందరిని సస్పెండ్ చేసి,మరి కొందరిని ఐజి ఆఫీసుకు అటచూడ్ చేశారు. దింతో పోలీసు శాఖతో పాటు రాజకీయ వర్గాల్లో తీవ్ర సంచలనం రేగింది.ఐజి ఉత్తర్వులు ఇచ్చి పది రోజులు దాటినా ఉత్తర్వులు సరిగ్గా అమలు కావడం లేదని తెలిసింది. ఒక ఐజి స్థాయి అధికారి ఇచ్చిన ఉత్తర్వులు ఆచరణలోకి రాకపోవడం ఏమిటని రకరకాల ప్రచారం సాగుతోంది. ఐజి ఇచ్చిన ఉత్తర్వులకు కొన్ని చోట్ల బ్రేక్ పడిందని,మరికొన్ని చోట్ల అధికార పార్టీకి చెందిన బడా నేతల అండదండలతో తారుమారు అయ్యాయని ప్రచారం సాగుతోంది. ఇంత ప్రచారం సాగిన ఐజి కార్యాలయం నుంచి మళ్ళీ ఎలాంటి ఉత్తర్వులు వెలువడకపోవడం ప్రశ్నార్థంగా మారింది. ముఖ్యంగా వికారాబాద్ జిల్లా తాండూరు పోలీసు సబ్ డివిజన్ లో ఎప్పుడులేని విధంగా ఇద్దరు సిఐ లు,ఇద్దరు ఎస్.ఐ పై బదిలీ వేటు పడింది.ఈ వేటుతో ఈ ప్రాంతంలో కలకలం కనిపించింది.ఇందులో తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్, తాండూరు రూరల్ సిఐ అశోక్ గౌడ్ ను ఐజి కార్యాలయానికి అటాచుడ్ చేయగా పెద్దేముల్ ఎస్.ఐ గిరి,యాలాల ఎస్.ఐ శంకర్ లను ఎస్పీ ఆఫీసుకు అటచుడ్ చేస్తూ ఐజి ఉత్తర్వులు ఇచ్చారు.ఐజి ఉత్తర్వులకు ఇప్పటి వరకు క్లారిటీ కనిపించడం లేదు. బదిలీ వేటుకు గురైన తాండూరు,రూరల్ సిఐ లు,పెద్దేముల్, యాలాల ఎస్.ఐ లు యధావిధిగా విధులు నిర్వహిస్తున్నారు. అక్రమ ఇసుక అరికట్టడంలో విఫలం అయినందున ఐజి వీరిపై వేటు వేసినప్పటికిని యాలాల మండలంలో మాత్రం ఇప్పటికి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. అక్కడ పనిచేస్తున్న ఎస్.ఐ శంకర్ కనుసన్నుల్లోనే అక్రమ ఇసుక కొనసాగుతుంది. ఇంత జరిగినా ఎస్.ఐ లో మార్పు రాలేదని,ఇదేం పద్ధతి అంటూ తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీకి చెందిన బడా నేతల అండదండలతోనే ఎస్.ఐ శంకర్, శంకర్ దాదా గా మారి తాను అనుకున్నదే చేస్తున్నాడని పలువురు విమర్శిస్తున్నారు.ఇదిలావుండగా బదిలీ వేటుకు గురైన తాండూరు టౌన్ సిఐ సంతోష్ ను ఇక్కడనే కొనసాగిస్తూ పెద్దేముల్ ఎస్.ఐ గిరిని యాలాల కు పంపించి రూరల్ సిఐ అశోక్ గౌడ్ కు నగర ప్రాంతంలో కోరుకున్న చోట సిఐ గా పోస్టింగ్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. తీవ్ర విమర్శలకు గురైన యాలాల ఎస్.ఐ శంకర్ ను మాత్రం ఇక్కడ నుంచి పంపనున్నట్లు తెలుస్తోంది.ఎస్.ఐ శంకర్ కు ఒక నేత అండగా నిలుస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.ఏదేమైనా ఒక ఉన్నత స్థాయిలో ఉన్న అధికారి ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేసి మళ్ళీ పోస్టింగ్ ఇవ్వడం ఏమిటని పోలీసు శాఖలోని పలువురు అధికారులు చర్చించుకుంటున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11) : మండల పరిదిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పసుల శివ మృతి చెందడంజరిగింది. శివ మృతి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి బాదిత కుటుంబాన్ని పరమార్శించి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తు మృతుడు శివ అంత్యక్రీయల ఖర్చుల నిమిత్తం తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 11) : దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిదిలోని చంద్రధన గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారి మండపాన్ని సందర్శించిన ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, రైతులకు సంవృద్ధిగా పంటలు పండాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై చల్లంగా ఉండాలని కోరారు. తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా అన్ని వర్గాల ప్రజలు అమ్మవారికి పూజలు చేయడంతో ప్రతి ఒక్కరు అమ్మవారి కృపకు పాత్రులం అని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, నాయకులు మాజీ ఎంపీటీసీ రాములు, రాజేందర్ రెడ్డి, బక్కి రఘు, బి శంకర్ రెడ్డి, చిత్తరంజన్, అయ్యప్ప, కుమ్మరి రవి, ఉదయ్, శ్రీరామ్, భాను, నరేందర్, అభిలాష్ రెడ్డి, మహేష్ , కృష్ణయ్య, శంకర్, జి రామచందర్ , స్వాములు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా అమ్మవారి శోభాయాత్ర

## -ఆటాపాటలతో ఆకట్టుకున్న మహిళలు -కన్నుల పండువగా నిమజ్జనం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13) ః దేవిశరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్లలోని రచ్చబండ వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి 9రోజుల పాటు నియమనిష్టాలతో పూజలు చేసి భక్తిని చాటుకున్నారు. దసరా పర్వదినం సందర్భంగా శనివారం అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. శోభయాత్రలో ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు బతుకమ్మ, కోలాటాలతో ఆకట్టుకున్నారు. శోభాయాత్రలో చిన్నారుల ప్రత్యేక నృత్య ప్రదర్శన, అమ్మవారి వివిధ రూపాల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం అమ్మవారు ధరించిన చీరలను వేలం పాటలో దక్కించుకునేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో పోటీపడ్డారు. అమ్మవారి చీరను దక్కించుకోవడం తాము అదృష్టంగా భావిస్తామని, ఏడాదిపాటు సంతోషాలతో వర్ధిల్లుతామని భక్తుల నమ్మకం. సాయంత్రం వరకు అమ్మవారి ఊరేగింపు సాగింది. చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి పుష్కరిణి(గుండం)లో నిమజ్జనం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు మంగలి యాదగిరి, సున్నపు ప్రవీణ్,ప్రశాంత్, వడ్ల అనంద్, చిన్నెంకి శ్రీనివాస్, సాలె రవి, ప్రవీణ్‌చారి, మహేష్‌చారి,పొట్ట దయాకర్ గ్రామస్థులు భోజిరెడ్డి, అర్థ శేఖర్‌రెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని గుండాల గ్రామంలో దుర్గామాత అమ్మవారి చీరలు వేలం రూ.9లక్షలు పలికింది. కేసారం, పామెన, అల్లవాడ, దామరిగిద్ద,





మల్కాపూర్, గొల్లగూడ గ్రామాల్లోని దుర్గామాత అమ్మవారికి భక్తిశ్రద్దలతో పూజలు చేసి చేవెళ్ల గుండంలో నిమజ్జనం చేశారు.

# శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం -గోవిందనామస్మరణతో మార్మోగిన చేవెళ్ల



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13) ః దసరా నవరాత్రి ఉత్సవాలను సందర్భంగా శనివారం చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి తెప్పోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతియేటా దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి 9రోజుల పాటు భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీలక్ష్మివెంకటేశ్వరుడు ప్రతిరోజు వివిధ సేవల్లో భక్తులకు దర్శమిచ్చారు. దసరా పండుగ సందర్భంగా చేవెళ్ల గుండంలో నిర్వహించే తెప్పోత్సవం కార్యక్రమం ఆనవాయితీగా నిర్వహిస్తారు. తెప్పోత్సవం కార్యక్రమాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చేవెళ్ల పుష్కరిణి భక్తులతో సందడి వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమం మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్



శైలజాఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ దేవర శ్రీధర్‌రెడ్డి, పూజర్లు వామానాచార్యులు, కన్న, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గ్రామస్థులు ఆగిరెడ్డి, బోజిరెడ్డి, తిరుపతిరెడ్డి, అర్థ శేఖర్‌రెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డి, రాజవర్దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా దసరా ఉత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 13): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు దసరా పండుగను పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి పూజ కార్యక్రమంలో రావణ దహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పోరెడ్డి పద్మ భాస్కర్ రెడ్డి, బొక్క రాజేందర్‌రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, భారత రాష్ట్ర సమితి పార్టీ ముఖ్య నాయకులు వివిధ పార్టీల నాయకులు దేవస్థానం పాలక మండలి సభ్యులు మాజీ పాలకమండలి సభ్యులు చారి, యాదగిరి అర్చకులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డికి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 13): గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఆదివారం కందు కూరు మండల కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రామిడి శ్రీకాంత్‌రెడ్డి, గడ్డం శ్రీకాంత్‌రెడ్డి, పడమటి రవికాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# అల్మాస్‌గూడలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు





బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 13): అల్మాస్గూడ నాలుగో డివిజన్లో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకల్లో మాజీ మంత్రి పట్లోల సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి హాజరై మహిళలతో అభిమానులతో సద్దుల బతుకమ్మ, గౌరమ్మ లను ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు యావత్ తెలంగాణ ప్రజలందరికీ ఉంటూ ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలందురు సుఖసంతోషాలతో ఆయువారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో అల్మాస్ గూడ 4వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల యువ నాయకుడు కౌశిక్ రెడ్డి, కార్పొరేషన్ స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సబితమ్మకు దసరా శుభాకాంక్షలు



జల్ పల్లి నాయకులుజల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):దసరా పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని జిల్లెలగూడ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాంజల జనార్ధన్. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజవర్గం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండి, అన్ని విధాలుగా అభివృద్ధికి సహకరించే మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారన్నారు. పిలిచిన పిలవకున్నా తనవంతుగా ప్రజలకు అన్ని విధాలుగా తోడుండి రక్షణ కవచంగా నిలిచి, అటు ప్రజలను, కార్యకర్తలను సబితా ఇంద్రారెడ్డి కాపాడుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ బిఆర్ఎస్ నాయకులు నవపేట్ ఆంజనేయులు, సూర్ రెడ్డి గోపాల్ రెడ్డి, నాగేష్ ముదిరాజ్, జల్ పల్లి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కందుకూరులో ఘనంగా దుర్గమాత ఊరేగింపు నిమజ్జనోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 13): దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కందుకూరు గ్రామంలో దుర్గమాతను ప్రతిష్టంచగా ఆదివారం నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ ఆటలు, యువతీ యువకుల నృత్యాలతో చిన్నారుల కోలాటాలతో గ్రామ వీధుల గుండా దుర్గామాత ఊరేగింపు అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహన్ని నిమజ్జనానికి గంగమ్మ ఒడికి తీసుకెళ్లారు. అంతకుముందు అమ్మవారి ముక్కుపుడక నిమ్మ జంగారెడ్డి 46,500 లకు, ఆకుల మల్లప్ప అమ్మవారి చీరలు 20 వేలకు వేలం పాటలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వికారాబాద్‌ను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి

- కొడంగల్ అభివృద్ధికి రూ.5 వేల కోట్లు
- జిల్లాలో మిగతా 3 నియోజవర్గాల అభివృద్ధి సంగతేమిటి
- వికారాబాద్ కు కనీసం రూ.500 కోట్లు కూడా ఇవ్వలేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాను ఎన్ని కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తారో చెప్పాలి
- బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్




వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13): గతంలో ఉన్న ముఖ్యమంత్రులు వారి వారి జిల్లాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటే, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, వికారాబాద్ జిల్లా వాసి అయిన రేవంత్ రెడ్డి కేవలం ఆయన నియోజకవర్గాన్ని కొడంగల్ ను మాత్రమే అభివృద్ధి చేసుకొని జిల్లాలోని మిగతా 3 నియోజకవర్గాల అభివృద్ధిని గాలికి వదిలేస్తున్నాడని బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. దామగుండం ఫారెస్ట్ లో ఏర్పాటు చేయనున్న నేవీ రాడార్ స్టేషన్ భూమిపూజ కార్యక్రమానికి ఈనెల 15న కేంద్ర మంత్రులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు రానున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం జిల్లా కేంద్రంలోని బసంత్ ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ.. అభివృద్ధి అంటే కేవలం కొడంగల్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమా..? వికారాబాద్ నియోజకవర్గం అంటే సెంటిమెంట్ అని ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఎమ్మెల్యే సీటు గెలుచుకున్న తర్వాత వికారాబాద్ అభివృద్ధిని గాలికి వదిలేశాడు అని అన్నారు. కొడంగల్ నియోజకవర్గాన్ని రూ.5000 కోట్లు పెట్టి అభివృద్ధి చేస్తున్నారు సంతోషమే, కానీ వికారాబాద్ నియోజకవర్గంతో పాటు మిగతా పరిగి, తాండూర్ నియోజకవర్గాలకు కూడా కనీసం రూ.500 కోట్లు అయినా పెట్టి అభివృద్ధి చేయాలి కదా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర మొత్తం 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు తీసుకొస్తే జిల్లా కేంద్రానికి ఇవ్వకుండా దాన్ని కూడా కొడంగల్ కు తీసుకుపోవడం సీఎం స్వార్థానికి నిదర్శనం అని చెప్పాలి. మరి ముఖ్యంగా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో అభివృద్ధి కుంటుపడింది. పంచాయతీ ట్రాక్టర్ లో డీజిల్ పోయడానికి కూడా నిధులు లేని దుస్థితిలో నేడు గ్రామాలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలు ఎలాగో అమలు చేయలేరు, కనీసం గత ప్రభుత్వంలో ప్రారంభించిన అభివృద్ధిని అయినా కొనసాగించాలి కదా అని అన్నారు.

**రక్తం ఒడ్డుతున్న మన్నెగూడ, అప్ప జంక్షన్ రోడ్డు..!**

మన్నెగూడ, అప్ప జంక్షన్ రోడ్డు మంజూరు అయ్యి చాలా రోజులు అవుతున్న ఇప్పటి వరకు రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. దాంతో గత 3 సంవత్సరాల లోనే దాదాపుగా 367 రోడ్డు ప్రమాదాలు జరగగా, 137 మంది తమ ప్రాణాలను కోల్పోయారు. 400కు పైగా ప్రయాణికులు క్షతగాత్రులు అయ్యారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికీ ఈ రోడ్డు పనులు ప్రారంభించడం లేదు. ప్రజలకు ఉపయోగపడే, వారి ప్రాణాలను కాపాడే ఇలాంటి అభివృద్ధి పనులను కూడా పక్కన పెట్టడం బాధాకరం అన్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఈ రోడ్డు పనులను వీలైనంత తొందరగా ప్రారంభించి పూర్తి చేయాలని బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ డిమాండ్ చేశారు. అనంతరం మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బైడ్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నో అరుదైన పక్షులు, జంతువులు, లక్షల ఔషధ మొక్కలు ఉన్న దామగుండం అడవిని నిర్వీర్యం చేస్తూ ఇక్కడ నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు. దీని నుంచి వచ్చే రేడియేషన్ కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని అన్నారు. దీని కారణంగా క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం ఉందని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయకుండా నేవీ రైల్వే స్టేషన్ ను ప్రారంభించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం అన్నారు. నేవీ రాడార్ స్టేషన్ దామగుండం నుంచి మార్చని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బూమొల్ల కృష్ణయ్య, అప్ప విజయ్, సురేష్ గౌడ్, రవిశంకర్ జొన్నాల, చైతన్య కిరణ్, కేదార్నాథ్, సిద్ధిక్ ,శాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు





బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 14: సొంత నియోజకవర్గం కొడంగల్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డిని ఆదివారం కాంగ్రెస్ నాయకులు కలిశారు. దసరా సందర్భంగా సీఎంకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, మాజీ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్, మల్లేశ్, గౌరారం కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ సీసీ వెంకటయ్య, పులిందర్‌రెడ్డి తదితరులు దసరా శుభాకాంక్షలు తెలిపారు.





## మాటల తూటాలు పేల్చుకొని చిరునవ్వులు చిందించిన 'ముగ్గురు పెద్ద కాపులు'

- దసరా వేడుకల్లో చిందులు తొక్కిన పట్నం, బుయ్యని,పైలెట్
- వారివారి అనుచర వర్గాల్లో అయోమయం
- గుర్రుగా ఉన్న ఇతర వర్గాలు

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం రాజకీయాల్లో ఏది జరిగిన సంచలనంగానే మారుతుంది. ఇక్కడ ఉన్న ముఖ్య నేతల మధ్య బేధాలు,అభిప్రాయ బేధాలు, గొడవలు తరచుగా జరుగుతూనే ఉంటాయి. తీవ్ర స్థాయిలో విమర్శలు, ప్రతి విమర్శలు, బుల్లెట్టు లాంటి మాటలతో తూటాలు పేల్చుకొని మళ్ళీ చిరునవ్వులు చిందించడం తరచుగా కనిపిస్తుంది. ఇలాంటి సంఘటనలు గతం తోపాటు తాజాగా రెండు రోజుల క్రితం తాండూరు పట్టణంలో జరిగిన దసరా వేడుకల్లో కనిపించింది. ప్రతినిత్యం ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించే ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మధ్య చిరునవ్వుల సందడి కనిపించింది. దసరా రోజు ముగ్గురు ఒకేచోటకి చేరుకొని జమ్మి పెట్టుకొని అలైబలై చేసుకొని చిరునవ్వులు చిందించుకున్నారు. వేడుకల్లో ఉన్న వివిధ పార్టీలకు చెందిన నేతలు వారివారి అనుచర వర్గం అయోమయానికి గురయ్యారు. నాలుగు రోజుల క్రితమే ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం పై, ఎమ్మెల్యే బుయ్యని పై,తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. దానికి కౌంటర్ గా ఎమ్మెల్యే వర్గానికి చెందిన నేతలు పైలెట్‌ను తీవ్రంగా విమర్శిస్తూ ప్రకటనలు విడుదల చేశారు. తీరా మరుసటి రోజే దసరా వేడుకల్లో చిరునవ్వుల్లో మునిగిపోవడం తో పెద్ద కాపులు చేస్తున్న రాజకీయం ఇదేమి రాజకీయం అంటూ పలువురు విమర్శలు వ్యక్తం చేశారు. ఇదిలా వుండగా పెద్ద కాపులు చేస్తే ఏదైనా చెల్లుబాటు అవుతుందని,మేము కొద్దిగా చేసిన అది పెద్దగా చేయిస్తారని, ఇదేమి రాజకీయం అంటూ బీసీ, ఎస్సీ, ఎస్టీ,



ఇతర వర్గాలకు చెందిన కొందరు నేతలు గుర్రుగా ఉంటూ మండి పడుతున్నారు. బద్ధ రాజకీయ శత్రువులుగా ఉన్న పట్నం,పైలెట్ ల మధ్య కూడా గతంలో కూడా ఎన్నో జరిగాయని, ఎమ్మెల్యే టిక్కెట్ విషయంలో క్లారిటీ వచ్చిన తరువాత పైలెట్, పట్నం నివాసానికి వెళ్లి తనకు మద్దతు తెలపాలని, ఎలాంటి పద్దతిలో ప్రాధేయపడ్డాడో అందరికి తెలుసునని కొందరు సోషల్ మీడియాలో కూడా పోస్టులు చేశారు. ఇదే ఎక్కడ చూసినా హాట్ టాపిక్ గా కొనసాగుతుంది.

**అభివృద్ధికి వ్యతిరేకం కాదు..**

## ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరాటం

**మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 14): కొడంగల్ ప్రాంత అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొడంగల్‌లో పర్యటించిన ఆయన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి సొంత గ్రామంపై ఉన్న శ్రద్ధతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి చేయాలన్నారు. తాము ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించారని ఆరోపించారు. కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నారు. గత ప్రభుత్వం ఇబ్రహింపట్నం, మహేశ్వరం ప్రాంతాల్లో 14 వేల ఎకరాలు ఫార్మాసిటీకి కేటాయించడం జరిగిందని, అక్కడ కాకుండా కొడంగల్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, డాక్టర్ నవాజుద్దీన్, మధు, బుచ్చిరెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవంలో చెరువులో పడి వ్యక్తి మృతి



బషీరాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): బషీరాబాద్ మండల పరిధిలో రెడ్డి ఘనపూర్ లో నవరాత్రి ఉత్సవాల్లో విషాదం చోటు చేసుకుంది ఎస్.ఐ గఫర్ తెలిపిన వివరాల ప్రకారం రెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన వెన్నచెడ్ అశోక్ (40) తండ్రి కిష్టప్ప, భార్య లక్ష్మి వీరికి ముగ్గురు సంతానం ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు నవరాత్రుల సందర్భంగా చెరువులో దుర్గామాతను నిమజ్జనం చేస్తుండగా వ్యక్తి గల్లంతయ్యారు.ఈ విషయాన్ని గమనించిన స్థానికులు రవీందర్ గాలించి మృతేదహం వెలికి తీయడం జరిగింది. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గాఫార్ తెలిపారు.


## ఎల్లకొండలో విద్యుదాఘాతానికి ఎద్దు బలి



నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): విద్యుత్ షాక్ తో కాడెద్దు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యెల్లకొండ గ్రామంలో చోటు చేసింది విద్యుదాఘాతానికి బలైన సంఘటన రైతు ముసిల్లీ రామచంద్రయ్య కథనం ప్రకారం. ఎప్పటిలాగే ఆదివారం కూడా ఎద్దులను మెత మేయడానికి పొలం పరిసరాలలో ఎద్దులను తీసుకెళ్తుండగా . అందులో ఒక్క ఎద్దు మెడ పైకి లేపగా అక్కడే ఉన్న నియంతిక తీగలు తగిలి ఎద్దు కండ్లముందే చూస్తుండగానే ప్రాణాలు కోల్పోతుండగా నిస్సహాయ స్థితిలో ఉన్న రైతు బోరున ఏడుస్తున్న రామచంద్రయ్య ఓదార్చలేకపోతున్న గ్రామస్తులు ఈ నేపథ్యంలో ఒక ఎద్దు విద్యుదాఘాతానికి గురై అక్కడికి అక్కడే మృతి చెందాగా దాని విలువ దాదాపు 80వేల రూపాయలు ఉంటుందని రైతు రామచంద్రయ్య తెలిపారు. అయితే ఈలాంటి పొరపాట్లు అధికారుల తప్పిదం వల్లనే జరిగిందన్నారు .ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ట్రాన్స్ఫార్మర్లకు కంచే ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎద్దులను అప్పు చేసి కొన్నానని విధి వక్రీకరించి తీవ్ర నష్టాన్ని కలుగ చేసిందని చెప్పారు. ఎద్దులను ఎంతో ప్రేమగా పోషించానని ఆయన కన్నీరు కారుస్తూ తెలిపారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
14 అక్టోబర్ 2024

# అమ్మవారి సేవలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు



మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 13): అల్మస్ గూడ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మెదక్ పార్లమెంటు సభ్యులు ఎం రఘునందన్ రావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు రామిడి మాధురి వీర కర్ణ రెడ్డి, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి; బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు శివారెడ్డి, బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షులు రాళ గూడెం రామకృష్ణారెడ్డి, జిల్లా బిజెపి ఐటీ సెల్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శశివర్ధన్ రెడ్డి, బంగారు రవికాంత్, శ్రీరామ్ రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, గణేష్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి, బంగారు రాహుల్, లక్ష్మీనారాయణ యాదవ్, ఉత్సవ సమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి తీర్థ ప్రసాదం లండు వేలం

**రూ. 41,801 దక్కించుకున్న ఎల్లారం శేఖర్ రెడ్డి శంకరమ్మ దంపతులు**



కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్13): మండలం పరిధిలోని దత్తాయపల్లి గ్రామములో తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటుచేసినరు విజయదశమి సందర్భంగా పూజలు నిర్వహించి. అమ్మవారి లడ్డు ప్రసాదం వేలం నిర్వహించారు. 41801/- రూపాయలకు గ్రామానికి చెందిన ఎల్లారం శేఖర్ రెడ్డి శంకరమ్మ దంపతులు వేలం పాటలో దక్కించుకున్నారు. పెద్ద మొత్తంలో వేలంపాటలో దక్కించుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఎండీ షకిల్‌కు డ్రైవర్ యూనియన్ చేయూత



తలకొండపల్లి, మేజర్న్యూస్ (అక్టోబర్ 11) : మండల పరిదిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన డ్రైవర్ మహమ్మద్ షకీల్ గత కొంత కాలంగా బ్రైన్ స్ట్రోక్‌తో బాదపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. షకీల్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్న తోటి డ్రైవర్ యూనియన్ సభ్యులు షకీల్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తమ వంతు సహకారంగా బాదిత కుటుంబ సభ్యులకు 50వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ సభ్యులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి రూ:31వేల విరాళం



నందిగామ, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 13) : షాబాద్ మండలం, సాయిరెడ్డి గూడ గ్రామంలో చేపట్టిన శివాలయ నిర్మాణానికి నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చెందిన వడ్డె శ్రీను 31వేల రూపాయలను ఆదివారం స్థానికులతో కలిసి ఆలయకమిటికి విరాళం గా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామివారి ఆలయనిర్మాణంలో తనకు భాగస్వామ్యం దక్కడం అధృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బస్సు కారు డి ఇద్దరికీ గాయాలు






కేశంపేట్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 13): దసరా పండుగ పూట విషాదం.. ప్రమాదం తప్పింది మండల పరిధిలో అల్వాల గ్రామ శివారులో ఎస్ ఆర్ పెట్రోల్ పంపు వద్ద బస్సు కారు కు ఢీకొట్టడంతో కారు ముందు ఇంజన్ భాగం పూర్తిగా డ్రమేజ్ అయింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలు అయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## ఘనంగా దుర్గ మాత హెూమం ఊరేగింపు

కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 13): కేశంపేట మండల కేంద్రంలో దసరా నవరాత్రుల లో భాగంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారి మండపం లో హెూమం, పూజా కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం దుర్గామాత అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో భజనలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని కృష్ణ నదిలో నిమజ్జనం చేసేందుకు భక్తులు తరలి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో పూజారి రాఘవ శర్మ మరియు గ్రామ పెద్దలు భక్తులు, నాయకులు మహిళలు యువకులు, అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులకు పూజలు చేసిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):దసరా పండుగను పురస్కరించుకొని జల్ పల్లి మున్సి పాలిటీ, జల్ పల్లి గ్రామంలో ఆర్టిసి బస్సులకు పూజలు నిర్వహించారు స్థానిక 16వ వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం జల్ పల్లి గ్రామంలో దసరా పండగ సందర్భంగా బస్సులకు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అదేవిధంగా దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకొని అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):దసరా నవరాత్రుల సందర్భంగా శనివారం రాత్రి వేణుగోపాల స్వామి, పోచమ్మ గుడి, నవదుర్గ యూత్, జై మాతాదీ యూత్, మల్లాపూర్ దుర్గా అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే, పిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దయతో మహేశ్వరం నియోజవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, అచన శ్రీనివాస్, పి వెంకట్ రెడ్డి, టింకు, వరికుప్పల వెంకటేష్, సురేష్, జెట్ట పాండు, శివకుమార్, నవీన్, బోర్ర శ్రీధర్, కే ప్రభాకర్, కే శ్యామ్, శివ, దీక్షిత్, శ్రీరామ్,ప్రశాంత్, టి సుధాకర్,పవన్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు...

**జమ్మి ఆకును మాజీమంత్రి కీ బహుకరించిన అభిమానులు**



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 13): దసరా పండుగను పురస్కరించుకొని తన అభిమానులకు అందుబాటులో ఉన్న మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి. అభిమానులు దసరా శుభాకాంక్షలు తెలిపి జమ్మి ఆకులు బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఏం. దుర్గా దీప్లాల్ చౌహన్, బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, సిద్ధల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిరుర్ బాల్రాజ్ దిండు మహేందర్, అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు



కందుకూరు, మేజర్న్యూస్ ( అక్టోబర్ 13): విజయదశమి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీకగా ఈ పండుగను ప్రజలు జరుపుకున్నారు. గ్రామాలలో ప్రజలు కొత్త బట్టలు ధరించి ఊరువాడ ముస్తాబై శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాలకు చేరుకుని ఒకరిని ఒకరు ఆలిగనం చేసుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కందుకూరు మండల కేంద్రంలో రావణ దహనాన్ని చేశారు.



### సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గువ్వ రవి ముదిరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని ఆయన నివాసంలో శనివారం విజయదశమి పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి – బ్లాక్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఫిర్జాదిగూడ డిప్యూటీ మేయర్ శివకుమార్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు సురేష్ నాయక్, అబ్బాసాని యాదగిరి యాదవ్, శివకుమార్, రాఘవేందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏళ్లుగా దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటుకు సహకరిస్తున్న మహేందర్ గౌడ్‌ను సన్మానించిన అసోసియేషన్ సభ్యులు



చేవెళ్ల మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః చేవెళ్ల మండలం కేసారం గ్రామ జై భవాని భవాని మాత యూత్ అసోసియేషన్ కు చేయూతనందిస్తూ మూడు సంవత్సరాలుగా అమ్మవారి విగ్రహనికి ఎంత ఖర్చు అయినా వెనకాడకుండా బి ఎం వై ఏ కి సపోర్ట్ చేస్తున్న గ్రామానికి చెందిన కాసుల మహేందర్ గౌడ(చేవెళ్ళ మహి) కి అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం అమ్మవారి శోభాయాత్ర లో కావలసిన పులిహోర ప్రసాదం కి కూడా తన చేయుతనదిస్తున్న ఆయనకు మరియు వారి కుటుంబానికి ఎప్పటికి అమ్మవారి ఆశీస్సులు వుండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ దంపతులను అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఎంవైఏ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయ దశమి వేడుకలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః విజయ దశమి పండుగ వేడుకలు కుల్కచర్ల మండల వ్యాప్తంగ శనివారం ఘనంగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగను జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరూవాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని మైదానంలో రావణ దహనాన్ని చేసి అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ నమస్కారంతో దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల వ్యాప్తంగా అన్నిగ్రామాల్లో దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. దసరా పండగ ఉత్సవాలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### దౌల్తాబాద్ మండల నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః మండలం లోని వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి నివాసం లో దౌల్తాబాద్ బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలను కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులకు కార్యకర్తలకు జమ్మి అందించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ మాజీ జడ్పీటీసీ పకిరప్ప. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు మాజీ సర్పంచ్ సంతోష్. మాజీ సర్పంచ్ శిరీష రమేష్. మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి దౌల్తాబాద్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దోమలో ఘనంగా దుర్గా మాత నిమర్జనం



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13)ః దోమ మండల కేంద్రంలో శనివారం దుర్గా మాత నిమర్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. వివిధ రూపాల్లో నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గా దేవి నిమర్జన ఉత్సవాలు దోమ లో భక్తులు ఉత్సాహంగా గ్రామ పుర విధుల్లో మహిళా మణుల కోలాటాలు భక్తుల అట పాటలతో ర్యాలీ ఉత్సాహబరితంగా నిర్వహించిన నిమర్జన కార్యక్రమం లో దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, విగ్రహ దాత దాసరి రాజేందర్ మాజీ ఎంపీటీసీ అనిత యాదయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయాకుమర్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, ఉత్సవ నిర్వహణ సభ్యులు చిరు రవికుమార్, శ్రవణ్, ప్రవీణ్,హరీష్ తదితరులు పాలుగోన్నారు.

## దోమలో ఘనంగా దసరా పండుగ

★ జమ్మి చెట్టుకు పూజ చేసిన మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 13)ః దోమ మండల కేంద్రంలో దసరా ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి గ్రామ పంచాయతీ నుండి వెళ్లిన గ్రామ పెద్దలు గ్రామస్తులు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జరిగిన జమ్మి పూజ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా మాజీ సర్పంచ్ రాజీరెడ్డి మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య జమ్మి చెట్టుకు ఆయుధ పూజ చేసి దసరా విజయ గాదను వివరించి ఒకరి ఒకరు పరస్పర అభినందనలు తెలియ జేసుకున్నారు మాజీ ఎంపీపీ రాజగోపాలచారి పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, పంచాయతీ వార్డ్ సభ్యులు లక్ష్మణ్, రమేష్, సాయి, కృష్ణ,మార్కెట్ డైరెక్టర్ శేఖర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి వేడుకలు





యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శమీ వృక్షానికి అర్చకులు వదిరాజ్ జోషి ప్రత్యేక పూజలు ఆలయ చేర్మెన్ హన్మంత్ రావు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పార్థసారథి రావు, కొడంగల్ ఆనంద్ రావు యాలాల మండలం కేంద్రంలో వివిధ గ్రామలలో విజయదశమి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,పేరి రాజేందర్ రెడ్డి, జమ్మి చెట్టుకు ప్రత్యేకంగా చేసి ఒకరికొకరు ఆప్యాయంగా జమ్మి పంచుకుని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగను జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి పాలపిట్టను దర్శించుకుని ఊరూవాడ ముస్తాబై శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ నమస్కారంతో దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## దుర్గామాత సేవలో పైలెట్ రోహిత్ రెడ్డి


యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః మండలం పరిధిలోని బాగాయిపల్లి గ్రామంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పైలెట్ రోహిత్ రెడ్డిని కలిసి దసరా పండుగా శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తాండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో పూజ కార్యక్రమంలో పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.

### రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ గుర్నాథ్ రెడ్డినీ దౌల్తాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు జమ్మిని అందించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్రీ.శే బాయిరెడ్డి మోహన్ రెడ్డి కుమారుడు బాయిరెడ్డి శ్రీనివాస్, ప్రమోద్ రావు, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు ఆవుటి మల్లేశం, మాజీఎంపీపీ విజయ్ కుమార్, భగవంతు, ఏబీఎన్ రీపోటర్ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే కు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ పకిరప్ప



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 13)ః మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలసి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ పకిరప్ప బీఆర్ఎస్ నాయకులు కోస్గి లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.


# పశు వైద్య సిబ్బంది నిర్లక్ష్యానికి గేదె మృతి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 1ః)ః మోమిన్ పేట మండల పరిధిలోని ఆదివారంరాళ్లగుడపల్లి గ్రామంలో ప్రసవ వేదన భరించలేక గేదె మృతి చెందిన సంఘటన మోమిన్ పెట్ మండల పరిధిలో రాళ్లగుడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గేదె ప్రసవ వేదన విషయమై పలుమార్లు పశువైద్యాధికారులకు గాని వైద్య సిబ్బంది ఫోన్ చేసిన స్పందించకపోవడంతో ఇంటి వద్దనే ప్రసవ వేదన భరించలేక గేదె మృతి చెందారు. గేద యజమానులు ఉదయం నుండి పలుమార్లు పశు వైద్యాధికారికి సిబ్బందికి ఫోన్లు చేసిన సెలవు దినం కావడంతో వైద్య సిబ్బంది స్పందించకపోవడంతో గేదె మృతి చెందడం జరిగింది. దీంతో గేదె యజమానులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. వైద్యాధికారులు అందుబాటులో సరైన సమయంలో వచ్చి గేదకు చికిత్స చేస్తే బ్రతికే ఉండేదేమోనని వారు అనుకుంటున్నారు. ధనవంతుడికి ట్రాక్టర్ ఉంటే పేదవాడికి గేదె ట్రాక్టర్ లాంటిదని మమ్మల్ని గేదె బ్రతికించేదని వారు కన్నీరు మున్నీరై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి మృతిచెందిన గేదె యజమానికి ఆర్థిక సహాయం అందించాలని వారు కోరుతున్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 13): దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు పాటు పూజలు అందకున్న దుర్గాదేవిని భక్తులు ఆదివారం సంప్రదాయాంగా గంగమ్మ ఒడికి సాగనంపారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన శోభయాత్రలో డిజే పాటలు, యువతియువకుల ఆటపాటలు, కోలాటాలు భజన కీర్తనలతో ఊరేగించారు.



కొత్తూర్‌లో అమ్మవారి కలశం, చీరలు దక్కించుకున్న భక్తుడు

★కొత్తూర్‌లో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమాత శోభ యాత్ర ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అమ్మవారి బంగారు ముక్కుపుడక, లడ్డును అంటటి సాయిలు ముదిరాజ్ 41 వేలు, చీరలు, కలశం 35 వేల రూపాయలకు కాసోజు( వడ్ల) రాములు, కుమారులు జ్ఞానేశ్వర్ చారీ, సతీష్ చారీ వేలం పాటలో దక్కించుకున్నారు అనంతరం దుర్గమాతను విగ్రహాన్ని శొభయాత్రగా నిమజ్జనం తరలించారు. కార్యక్రమంలో విగ్రహదాత బొక్క జగన్‌రెడ్డి, ముక్కపుడక దాత పాండు చారీ, అన్న ప్రసాద కర్త మేళ్ల దశరథ, గత సంవత్సరం చీరలు ద క్కించుకున్న కర్నాటి శంకరయ్యలను శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృష్ణగౌడ్, బాబుగౌడ్, ఏ.శ్రీనివాస్, ఎం.దర్శన్, యాదయ్య గౌడ్, ఎం.దశరథ, పెంటయ్య, సుదర్శన్, శ్రావణ్ కుమార్ శేఖర్‌రెడ్డి, నర్సింహ,డి. శ్రీకాంత్, డి.రాజు, కె.సాయి, కె,రాజేశ్, ఎ.దేవేందర్,జంగారెడ్డి, సతీష్, కిరణ్, ఏశ్రీనివాస్,శ్రీహరి,కొత్తగూడ మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, అభిలాష్ రెడ్డి, మల్లేష్,హరి తదితరులు పాల్గొన్నారు.



కటికపల్లి దుర్గమాత స్వాములకు సన్మానించి నూకం నరేష్

★ కటికపల్లిలో దుర్గమాత శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. యువనాయకుడు నూకం నరేష్ ముదిరాజ్ అమ్మవారి దీక్షలో ఉన్న స్వాములకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అమ్మవారి కరుణా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండి, వర్షాలు బాగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. శోభయాత్రలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



గుమ్మడవెల్లిలో అమ్మవారి ప్రత్యేక్య పూజలు నిర్వహిస్తున్న భక్తులు

★గుమ్మడవెల్లి గ్రామంలో విజయదశమి సందర్భంగా దుర్గమాత మండపంలో పూజలు నిర్వహించారు. పురోహితులు ప్రదీప్ పంతులు ఆధ్వర్యంలో లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, జమ్మిచెట్టుకు పూజ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ విజయదశమికి అన్ని విజయాలే ప్రసాదించాలని, సుఖసంతోషాలు కలిగి దుర్గమాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరి ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# దసరా వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి







కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 14): విజయదశమి (దసరా) వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. శనివారం రాత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని తన నివాసానికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్‌లు సుధీర్, లింగ్యానాయక్, ఉమాశంకర్‌ప్రసాద్, ఉమాహారతి, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తదితరులు సీఎంకు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసేందుకు పోటీలు పడి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

★ సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్, ఎమ్మెల్యేలు

సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పరిగి, తాండూర్, చేవేళ్ల ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# సీత్యానాయక్ తండా–బడెంపల్లి బీటీ రోడ్డు పనులు ప్రారంభం



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 14): బొంరాస్‌పేట్ మండలంలోని సీత్యానాయక్ తండా నుంచి బడెంపల్లి తండాకు బీటీ రోడ్డును కాంగ్రెస్ నాయకులు ఆదివారం ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో 2 కిలో మీటర్ల మేర రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల తండా వాసుల కల సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో తీరనుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు, మల్లేశ్, బాపల్లి తండా మాజీ సర్పంచ్ మోత్యానాయక్, ధర్మిందర్‌సింగ్, యువ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూత...

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 13):దివ్యాంగులకు చేయూతను ఇవ్వడంలో తన వంతు సహాయంగా ఎప్పుడూ కృషి చేస్తానని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జల్ పల్లి మున్సిపాలిటీకి చెందిన దివ్యాంగులకు ఆదివారం వీల్ చైర్ వాహనాలు పంపిణీ చేశారు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రజల మంచి చెడ్డలకు,అన్ని విధాలుగా తోడుగా ఉండి రక్షించుకునే బాధ్యతగా నియోజకవర్గ ప్రజలకు రక్షణగా ఎప్పుడు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమీద్, అజీమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణికొండలో రాజకీయ నాయకులు అలాయ్ బలాయ్...





మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 13)ః దసరా పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ నాయకులు రామక్రిష్ణారెడ్డి స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని కలిసి అలింగనం చేసుకొని అలయ్ బలాయ్ చెప్పి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ దాదాపు 20 సంవత్సరాలుగా స్నేహ బందంతో ఉన్నామని, 20 సంవత్సరాలుగా ప్రతి దసరాకి కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారీ మల్లేష్, నార్సింగి మార్కెట్ మాజీ చైర్మన్ బుద్ధొళ్ల శ్రీరాములు, నాయకులు బషీర్, మాల్యాద్రి నాయుడు, ఏర్పుల కుమార్, లక్ష్మి, శ్రీ గాంగాధర్, శ్రవణ్, ఆరిప్, శివగంగా, తదితరులు పాల్గొన్నారు.

# బైక్–కారు ఢీ..వ్యక్తి మృతి



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబరు 14): బైక్–కారు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో చోటు చేసుకుంది. మద్దూర్ మండలం చింతల్‌దిన్నె గ్రామా నికి చెందిన మొగులప్ప (34) టీఎస్ 06 ఈవై 8142 నెంబరు గల బైక్‌పై ఆదివారం హైదరాబాద్ నుంచి సొంత గ్రామం చింతల్‌దిన్నెకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట చెక్‌పోస్టు దగ్గర టీఎస్ 07 జీటీ 9049 నెంబరు గల ఫార్చూనర్ కారు బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో మొగులప్ప తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై మృతుడి తండ్రి ఆశప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు.